
# సత్యవాక్కు



## THE WORD OF TRUTH

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

SEPTEMBER - 2002

*Notes*

**SS** *Music Channel*

7-00 to 7-30 A.M.

*(Every Sunday)*

**క్రీస్తుసంఘములు సమర్పించుచున్న**

**" సత్యవాణి " కార్యక్రమమును**

**S.S.** Music ఛానల్‌లో చూడండి.

ఇప్పుడు **SS** Music ఛానల్‌లో ప్రతి ఆదివారం

ఉదయం గం|| 7.00 నుండి 7.30 వరకు చూడండి.

మీ బంధుమిత్రులతో కలసి

టి.వీ. ద్వారా సువార్త వినండి.

**ప్రసంగీకులు : జాషువా గూటం**

గమనిక:- **SS** Music ఛానల్ మీ ఊరిలో రానిచో మీ

కేబుల్ ఆపరేటర్‌ను సంప్రదించండి.

**Our E-mail address:**

**satyavanicoc@yahoo.com**

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 363722

Editor :

**Joshua Gootam**

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 23 సెప్టెంబర్ 2002 సంచిక 2

# నేడు అవుసరమై యున్న బోధ

*( Teaching needed for Today )*

"దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవుని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెర్రితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" అని అపొ.పౌలు 1 కొరింథీ 1:21లో వ్రాసెను. పరిశుద్ధాత్మావేశము కలిగినవారు చేసిన బోధను మనము పరిశీలించిన యెడల ఈనాడు అవుసరమైయున్న బోధ యెట్టిదో బహుశ తెలిసికొనగలము.

యేసు సూక్ష్మముగ, సులభముగ, తేలికగా అర్ధమగు రీతిగ బోధించెను. ఆయన బోధను అర్ధము చేసికొనుట ఎవరికి కష్టముకాదు.

నేటి బోధకులవలె సామాన్య ప్రజలు అర్థము చేసికొనలేని పెద్దపెద్ద మాటలను ఆయన ఉపయోగించలేదు. మనమాయన అడుగుజాడలలో నడుచు కొనునట్లు ఆయన మనకొక మాదిరి యుంచిపోయెనని అపొ. పేతురు చెప్పెను. ఆయన బోధించిన విధానములో కూడ ఆయన మనకు మాదిరి యుంచిపోయెను.

## సూటియైన బోధ

యేసు ఆనాటి అబద్ధ బోధకుల నెదుర్కొనెను. ఆయన చెప్పవలసిన మాటలను సూటిగ చెప్పెను. సత్యమును బోధించుటకు ఆయన సంశయించ లేదు. వారు వేషధారులని, అంధులైన మార్గదర్శకులని, అవివేకులని, సర్పములని, సర్పసంతానమని ఆయన చెప్పెను. మనుష్యులు కల్పించు పద్ధతులు దైవోపదేశములని బోధించువారు దేవునికి చేయు ఆరాధన వ్యర్థమని ఆయన వారికి బోధించెను. యేసు ఈనాడు గనుక భూమి మీద ఉంటే, కొంతమంది స్వనీతిపరులైన బోధకులు ఆయన బోధను బట్టి బాధపడుదురు.

## పాపమును ఖండించే బోధ

యేసు పాపమును ఖండించుటకు భయపడలేదు. అదొక శారీరక రోగమని ఆయన సాకులు చెప్పలేదు. ఆయన వ్యభిచారమును ఒక క్రియగా మాత్రమేగాక దాని తలంపును ఖండించెను: "వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పునదేమనగా - ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును" అని ఆయన బోధించెను (మత్త 5:27,28). ఈనాడు ప్రబలియున్న సులభ విడాకుల పద్ధతిని యేసు ఖండించెను. "వ్యభిచార నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడు; విడనాడబడిన దానిని పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడు". మరియు

"సృష్టి ఆది నుండి దేవుడు వారిని పురుషుని గాను స్త్రీనిగాను కలుగజేసెను. ఈ హేతువు చేత పురుషుడు తన తలిదండ్రులను విడిచిపెట్టి తన భార్యను హత్తుకొనును; వారిద్దరు ఏక శరీరమై యుందురు, గనుక వారిక ఇద్దరుగా నుండక ఏక శరీరముగా నుందురు. కాబట్టి దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదు" అని ఆయన బోధించెను (మత్తయి 19:9; మార్కు 10:6-9). ఈ అంశముపై యేసు బోధించిన రీతిగ నేడు బోధించుట ఎంతైనా అవసరమున్నది.

యేసుక్రీస్తు మోషే ధర్మశాస్త్ర కాలమందు జన్మించి జీవించెను గనుక దాని ననుసరించెను. అయితే పెద్దల పారంపర్యాచారములు దేవుని ఆజ్ఞలకు అడ్డంకము కలుగజేయునప్పుడు వాటిని ఖండించుటకు ఆయన వెనుదీయలేదు. "ఆ సమయమున యెరూషలేము నుండి శాస్త్రులును, పరిసయ్యులును యేసు నొద్దకు వచ్చి నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే, వారెందుకు పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి. అందుకాయన - మీరును మీ పారంపర్యాచారము నిమిత్తము దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించు చున్నారు? ... మీరు మీ పారంపర్యాచారము నిమిత్తము దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. వేషధారులారా, ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుచుందురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు అని యెషయా మిమ్మును గూర్చి ప్రవచించిన మాట సరియే అని వారితో చెప్పెను" (మత్తయి 15:1-9).

## పెద్దల బోధలను ఎత్తి చూపించారా

యేసు ఆనాడున్న పెద్దబోధలను ఎత్తిచూపించుటయే గాక వాటిని బోధించుచున్న తెగలను కూడ ఎత్తిచూపించెను. పరిసయ్యులు, సద్దూకయ్యులు అనువారితో బహిరంగ వాగ్వాదములు జరిపించి వారి

నోళ్ళు ఆయన మూయించెను. గనుక ఎవడును ఆయనకు మారుమాట చెప్పలేకపోయెను. మరియు ఆ దినము నుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు (మత్తయి 22:46). ఈనాడు కూడ క్రైస్తవ లోకములో అనేక అబద్ధ బోధలు, బోధకులున్నారు. యేసు క్రీస్తువలె వారి బోధలను, వారి తెగలను సత్యవాక్యమును బట్టి నిజ క్రైస్తవులు ఎత్తి చూపించవలసి యున్నది.

"అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొర్రెల చర్మము వేసికొని మీయొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు. వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు" అని యేసుక్రీస్తు బోధించెను (మత్త 7:15).

అపొస్తలుడైన పౌలు కూడ సత్యమును బోధించుటకును, అసత్యమును ఎత్తి చూపించుటకును భయపడిన బోధకుడు కాదు. ఒక మనుష్యుని ప్రేమించి అతడు చేయు బోధను నిర్లక్ష్యము చేయుమని అతడు ఎన్నడు చెప్పలేదు. సరిగదా, "మేము ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక" యని అతడు బోధించెను (గలతీ 1:8,9).

గలతీయలో యున్న సహోదరులు సత్యమును విడిచి భిన్నమైన బోధ తట్టు తిరిగిపోగా, "ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను?" అని అతడు వారిని హెచ్చరించెను (గలతీ 3:1). అపొస్తలుడైన పేతురు ఒకసారి అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక పౌలు అతనిని ముఖాముఖిగా ఎదిరించుటకు భయపడ లేదు (గలతీ 2:11). సత్యము నుండి మతశాఖలవైపు మరలుచున్న వారిని,

సత్యమును బోధించుచున్నామనియే అసత్యమునకు చేయూత నిచ్చువారిని నిజక్రైస్తవులు అపొ.పౌలు వలె హెచ్చరించి సత్యమార్గమున వారిని పునప్రవేశింప జేయవలెను. "సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింప బడుదునేమో యని తన విషయమై తాను చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచి దారికి తీసికొని రావలెను" అని గలతీ 6:1లో అపొ.పౌలు మనలను హెచ్చరించు చున్నాడు.

గనుక నేడు అవుసరమైన బోధయెట్టిది? అది యేసుక్రీస్తును అనుకరించి యున్నట్టిది. పాపిని ప్రేమించి, పాపమును ద్వేషించునట్టిది. అన్ని వేళలయందు సత్యమును ప్రకటించునట్టిది. అందుకే "నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగి యుండుము, వీటిలో నిలకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీబోధ వినువారిని రక్షించుకొందువు" అని పరిశుద్ధాత్ముడు హెచ్చరించియున్నాడు (1 తిమో 4:16).

మిత్రుడా, నీవు చేయు బోధ సత్యవాక్యమునకు భిన్నముగా యున్న యెడల అది నిన్ను నాశనమునకు నడిపించును సుమా. ఒకవేళ నీవు మానవ కల్పిత సిద్ధాంతములకు కట్టుబడి యున్నావేమో. అయితే అది వ్యర్థమని యేసుప్రభువు చెప్పుచున్నారు.

నీవు సత్యవాక్యమును జాగ్రత్తగా వినుము లేక చదువుము; క్రీస్తు నందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు నొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. క్రీస్తు సంఘములో క్రీస్తుచే చేర్చబడి సత్యవాక్యమును సరిగ ఉపదేశించుము. క్రీస్తు కొరకు పాటుపడుము.

# నీవు చేసిన పనియేమిటి ?

**(ఆది.కా. 4:10)**

"కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో ఉన్నప్పుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీద పడి అతని చంపెను. యెహోవా - నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీనును అడుగగా అతడు నేనెరుగను; నా తమ్మునికి నేను కావలివాడనా అనెను. అప్పుడాయన - నీవు చేసిన పనియేమిటి? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలో నుండి నాకు మొరపెట్టుచున్నదనెను" (ఆది 4:8-11).

## ఈ ప్రశ్న అడిగినది దేవుడే

"నీవు చేసిన పని యేమిటి?" అని అడిగినది దేవుడే. మానవ ప్రాణము యొక్క పవిత్రతను, నరహత్య యొక్క ఘోరపాపమును కయీను తెలిసికొనులాగున దేవుడు ఈ ప్రశ్న వేసారు. కయీను హేబెలును చంపాడు.

మానవుడు చేసే పనిని గూర్చి దేవుడు విచారించునని ఈ ప్రశ్నను బట్టి మనం తెలిసికోగలం. యిది ఒక పితరుని సహజమైన ఆసక్తిని కనబరచే ప్రశ్న. దేవుడు మన తండ్రి. మనం ఆయన బిడ్డలం (అపొ.కా. 17:29). మానవులందరిని గూర్చి ఆయన ఇంకా చింతించుచున్నారు (2 పేతురు 3:9).

తాను చేసిన నరహత్యను గూర్చి పశ్చాత్తాప్తుడై కయీను అసలు ఈ ప్రశ్న వేసుకోవలసి యుండెను (యిర్మియా 8:16). అతడు తన్నుతాను ప్రశ్నించుకొంటే దేవుడీ ప్రశ్నను వేయవలసి యుండకపోను గాని కయీను ప్రశ్నించుకోలేదు !

## మొట్టమొదటి నరహత్య మతసంబంధమైనది !

మానవ చరిత్రలో సంభవించిన మొట్టమొదటి నరహత్య మత సంబంధమైన విభేదము వలన కలిగినది ! నాటి నుండి నేటి వరకు మతపర మైన విభేదముల వలన కోట్లకొలది ప్రజలు చంపబడి యున్నారు. చివరకు

యేసు క్రీస్తును కూడ హత్యచేసింది మత ద్వేషమే ! ఆదిమ క్రైస్తవ చరిత్ర చాలమట్టుకు హతసాక్షుల చరిత్రయే. అనేకులు మతద్వేషానికి బలియైపోయారు.

సంస్కరణోద్యమం యొక్క చరిత్ర కూడా అంతే. అల్పసంఖ్యలో యున్న విశ్వాసులు సత్యమును పలుకుటకు కంకణం కట్టుకొంటే అధిక సంఖ్యలో యున్న వారు వారి రక్తాన్ని చిందించారు ! అట్లెందుకు జరిగింది? మతనాయకులు లేఖనముల ననుసరింపక, సత్యమును ప్రేమింపకపోయి నందువలన జరిగింది. మతపరమైన సంభాషణలో అసత్యములో యున్నవాడే సాధారణంగా తన కోపోద్రేకమును, ద్వేషాన్ని ప్రదర్శిస్తాడు. సత్యములో యున్నవాడు హింసింపబడినను సంతోషాన్ని అనుభవిస్తాడు.

రక్తము చిందింపకపోయినను ఈనాడు ప్రజలు కయీనువలె అపరాధులై యున్నారు, ఏలయనగా "తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు" (1 యోహాను 3:15). దేవుడు సహోదర ద్వేషాన్ని కాదు గాని సహోదరుని ప్రేమను కోరుచున్నారు.

## కయీను దుష్క్రియ యొక్క ప్రతిధ్వని

కయీను దుష్క్రియ యొక్క ప్రతిధ్వని అతనికి విరోధముగా మారుమ్రోగింది. అతని దుష్క్రియ దేవుని చెవులలో పడతెరిపిలేకుండా మారుమ్రోగింది. అందువలన దేవుడు, "నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలో నుండి నాకు మొరపెట్టుచున్నదనెను".

ఆ స్వరం యేమి చెప్పింది? నీవు నీ సహోదరునికి కావలివాడవు కాదుగాని వాని నాశనము చేసినవాడవని చెప్పింది. నీవు స్వార్థపరుడవు బుద్ధిహీనుడవని చెప్పింది. దేవుని యెడల, తోటిసోదరుని యెడల లెక్కలేని వాడవని చెప్పింది. నీవు దుష్టుడవు, పాపిష్టుడవని చెప్పింది. మన పాపములు మనమీద సాక్ష్యము పలుకును (యెషయా 59:12). అది దోషారోపణ చేసే స్వరం ! నిస్సందేహ స్వరం !

మానవుడు చేసే పని మంచిదైనా చెడ్డదైనా అతని గూర్చి సాక్ష్యం పలుకుతాది. దీన్ని దిగువ ఉదాహరణల ద్వారా చూడగలం:

1) కయీను హేబెలులు దేవునికర్పించిన అర్పణలు వారి విశ్వాసాన్ని గూర్చి సాక్ష్యమిచ్చాయి. "విశ్వాసమును బట్టి హేబెలు కయీను కంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమును బట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసము ద్వారా మాటలాడుచున్నాడు" (హెబ్రీ 11:4). మరణం అతని సాక్ష్యాన్ని సద్దణపలేక పోయింది.

2) అబ్రాహాము తన కుమారుని బలి యర్పించుటకు సయితము సంసిద్ధుడైయున్న క్రియ కూడా అతని గూర్చి సాక్ష్యమిచ్చింది. "నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నదని" దేవుడు చెప్పెను (ఆది 22:12).

3) పౌలు సౌలుగా యున్నప్పుడు క్రైస్తవుల హింసకుడుగా యున్న అతని జీవితం అతని మీద సాక్ష్యం పలికింది (అపొ.కా. 7:58; 8:1; 9:1-2). అందువలన యెరూషలేములోని శిష్యులు అతని గూర్చి బహుగా భయపడిరి (అపొ.కా. 9:26). ఒకప్పుడు సౌలు క్రియల ప్రతిధ్వని హెచ్చుగా యున్నందున అతడు క్రైస్తవుడైనను సరే శిష్యులు అతని మాటలను వినలేక పోయిరి.

4) రాజైన సౌలు అమాలేకీయులను బొత్తిగా నాశనము చేయకుండగా బ్రదుకనిచ్చినందున అతని క్రియలు గొర్రెల అరుపులలోను, ఎడ్లరంకెలలోను ప్రతిధ్వనించెను (1 సమూ 15:13,14).

5) యేసు ప్రభువు యొక్క క్రియలే ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చెను. "దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని" ఆ క్రియలు సాక్ష్యము పలికెను (యోహాను 3:2).

## మానవుని క్రియలకొక స్వరమున్నది

మానవుని క్రియలకొక స్వరమున్నది. ఏలయనగా :-

1. విశ్వాసము క్రియల మూలముగా వెల్లడియగును (యాకోబు 2:18). మానవుడు ప్రవర్తించే విధానాన్ని బట్టి అతడేమి నమ్ముచున్నాడో చెప్పగలము.

2. ప్రేమ విధేయత ద్వారా వెల్లడియగును (యోహాను 14:15). మానవుడు దేనికి సేవచేయునో దాన్నిబట్టి అతడు దేనిని ప్రేమించు చున్నాడో చెప్పవచ్చును.

3. ఒకని మాటలు అతని హృదయాన్ని బయలుపర్చును (మత్త 12:24). మానవుడు మాట్లాడే విధానాన్ని బట్టి అతని హృదయంలో ఏముందో చెప్పేయొచ్చును, ఏలయనగా, "హృదయములో నుండి జీవధారలు బయలువెళ్లును" (సామె 4:23).

## పాపము వలన కయీను శపింపబడ్డాడు

అంతకుముందు సర్పము శపించబడెను (ఆది 3:14). మరియు నేల కూడ శపించబడెను (ఆది.కా. 3:17) గాని మానవజాతి శపించ బడలేదు. మానవుని ప్రాణము ప్రశస్తమైనదని మానవునికే బోధింపబడాలి (నిర్గమ 20:13). మొట్టమొదటి సారిగా దేవునిచే మానవ సంతతి శపించబడినది. తరువాత దేవుడు పాపమును సహించడని కూడ మానవ జాతి నేర్చుకోవాలి. ఈ పాఠాన్ని నేర్చుకోవడం మానవునికి కొంచెం కష్టమే. ఏలయనగా అతడు ఎల్లవేళలా పాపముతో పొత్తుకలిగి యుండుటచే పాపము అంత ప్రమాదకరమైనది కాదని తలస్తాడు. గాని దేవునికైతే పాపము దాసత్వము చేయించుకొనేటంత ఘోరమైనది. అది యిచ్చు జీతము మరణమే (రోమా 6:23).

మనుష్యుడే పంట విత్తునో దానినే కోయునను సార్వజనిక సూత్రమును అందరు తెలిసికోవాలి. "మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడేమి

విత్తునో అదే పంటను కోయును" (గలతీ 6:7-8). కయీను పాపాన్ని విత్తాడు, దుఃఖాన్ని కోసాడు (ఆది 4:13).

## ముగింపు

మన పనులను ప్రార్థనపూర్వకముగాను, మనస్సాక్షితోను చేయవలెనని పై సంగతులు మనకు బోధించుచున్నవి.

మనం చేసేది యావత్తు యితరులకు సహాయకరంగా గాని, హానికరంగా గానియుండును (1 కొరి 5:6).

మరణం వలన మన స్వరం ఆగిపోయినను, మన క్రియలు మాత్రం ప్రకటించుచునే యుండును. "ఇప్పటి నుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు ... నిజమే, వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంటపోవును" (ప్రక 14:13).

మనక్రియల యొక్క ధ్వని మనలను దీవించడానికో లేక శపించడానికో తీర్పుదినము వరకు వినబడుచునే యుండును "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును పొందునట్లు మనలో ప్రతివాడును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరి 5:10; ప్రక 20:12).

-- లీరోయ్‌బ్రౌన్లో.

## గమనిక !

సత్యవాక్కు ప్రతినెలా పొందగోరువారు కనీసము 30/- రూపాయలను కానుకగా దిగువ చిరునామాకు పంపవలెను :

Satya Vakku, P. O. Box. 80, Kakinada - 533 001

# నీవు సిద్ధముగా యున్నావా ?

*( Are you Ready ? )*

అపొస్తలుడైన పౌలు "నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమేగాక చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని చెప్పెను" (అపొ.కా. 21:13) పౌలు సిద్ధముగా యుండెను. ఆదిమ భాషలో సిద్ధముగా యుండుట అంటే ఆసక్తి కలిగి యుండుటయని అర్థము. క్రీస్తు కొరకు తానేమైతే చేయగలడో దాన్ని చేయుటకు పౌలు సిద్ధముగా యుండెను. మనమును అట్లు చెప్పగలమా? మనము సిద్ధముగా యున్నామా? అపొస్తలుడైన పౌలు నుండి కొన్ని గొప్పపాఠములు నేర్చుకొందాము.

## సువార్త ప్రకటించుట కొరకు

మొదటిగా, పౌలు సువార్త బోధించుటకు సిద్ధముగా యుండెను. రోమా 1:15-16లో అతడిట్లు చెప్పెను: "కాగా నా వలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్తునికి కూడ రక్షణ కలుగ జేయుటకు అది దేవుని శక్తియై యున్నది". మనలో వున్న నిరీక్షణను గూర్చి హేతువు అడుగు ప్రతివానికి జవాబిచ్చుటకు మనం సిద్ధపడి యుండాలని పేతురు హెచ్చరించాడు (1 పేతురు 3:15).

ఆదిమక్రైస్తవులు సువార్తను బోధించడానికి సిద్ధపడియుండిరి. వారు ప్రతిదినము వాక్యమును ప్రకటించిరి (అపొ.కా. 5:42). దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను (అపొ.కా. 6:7). హింసవలన చెదరిపోయిన వారు సయితము సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4). క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞను వారు యదార్థముగా

అంగీకరించిరి గనుక సిద్ధపడియుండిరి. యేసువారిని యిట్లు ఆజ్ఞాపించెను: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్షవిధింప బడును" (మార్కు 16:15-16). అందువలన వారి తరములోనే లోకమునకంతటికీ సువార్త ప్రకటింపబడెను (కొలస్స 1:23).

సువార్త బోధించుటను మనం తక్కువగా అంచనా వేయరాదు. సువార్త ప్రకటనయను వెర్రితనము చేత నమ్మువారిని రక్షించుటకు దేవుని దయాపూర్వక సంకల్పమాయెనని పౌలు చెప్పెను (1 కొరి 1:21). "వారు విశ్వసించని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు ? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించు వారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు?" అని పౌలు ప్రశ్నించెను (రోమా 10:14-15).

సువార్త ప్రకటించుటకు మనం సిద్ధముగా యున్నామా? ప్రశ్నించు కొందము.

క్రీ॥శ 1260లో చైనాలో కుబ్లైఖాన్ అనునతడు ఏలనారంభించెను. 30 సం॥ల మట్టుకు, తాను మరణించే వరకు మంగోలు జాతీయులకు ఏలికగా అతడుండెను. అతని కాలంలో వెనీసునగరం నుండి నీకోలో, మఫియోపోలో అను సోదరులు చైనా రాజధాని పేకింగ్ పట్టణమునకు వెళ్లిరి. వారిని కుబ్లైఖాన్ సాదరముగా ఆహ్వానించెను. ఈ సోదరులిద్దరు 1266లో తమ స్వదేశమునకు తిరిగి వెళ్లినప్పుడు పోప్‌కు కుబ్లై ఖాన్ వారి ద్వారా ఒక వర్తమానము పంపించెను. క్రీస్తునందు విశ్వాసము గల వందమందిని తన దేశమునకు పంపించుమని అతడు వర్తమానమును పంపెను. "వారు వచ్చి క్రైస్తవ్యము శ్రేష్ఠమైన మార్గమని, మిగతా వాటన్నిటి కంటె సత్యముపై, వాస్తవములపై ఆధారపడి యున్నదని తన దేశస్థులకు బోధించాలని అతడు కాంక్షించాడు".

పోపు ద్వారా పంపబడిన వారు ప్రాథమిక సువార్త సత్యములనే బోధించుటకుపకరిస్తే ఎంత మేలు జరిగియుండేదో మనం ఊహించుకొన

## మానవుని క్రియలకొక స్వరమున్నది

మానవుని క్రియలకొక స్వరమున్నది. ఏలయనగా :-

1. విశ్వాసము క్రియల మూలముగా వెల్లడియగును (యాకోబు 2:18). మానవుడు ప్రవర్తించే విధానాన్ని బట్టి అతడేమి నమ్ముచున్నాడో చెప్పగలము.

2. ప్రేమ విధేయత ద్వారా వెల్లడియగును (యోహాను 14:15). మానవుడు దేనికి సేవచేయునో దాన్నిబట్టి అతడు దేనిని ప్రేమించు చున్నాడో చెప్పవచ్చును.

3. ఒకని మాటలు అతని హృదయాన్ని బయలుపర్చును (మత్త 12:24). మానవుడు మాట్లాడే విధానాన్ని బట్టి అతని హృదయంలో ఏముందో చెప్పేయొచ్చును, ఏలయనగా, "హృదయములో నుండి జీవధారలు బయలువెళ్లును" (సామె 4:23).

## పాపము వలన కయీను శపింపబడ్డాడు

అంతకుముందు సర్పము శపించబడెను (ఆది 3:14). మరియు నేల కూడ శపించబడెను (ఆది.కా. 3:17) గాని మానవజాతి శపించ బడలేదు. మానవుని ప్రాణము ప్రశస్తమైనదని మానవునికే బోధింపబడాలి (నిర్గమ 20:13). మొట్టమొదటి సారిగా దేవునిచే మానవ సంతతి శపించబడినది. తరువాత దేవుడు పాపమును సహించడని కూడ మానవ జాతి నేర్చుకోవాలి. ఈ పాఠాన్ని నేర్చుకోవడం మానవునికి కొంచెం కష్టమే. ఏలయనగా అతడు ఎల్లవేళలా పాపముతో పొత్తుకలిగి యుండుటచే పాపము అంత ప్రమాదకరమైనది కాదని తలస్తాడు. గాని దేవునికైతే పాపము దాసత్వము చేయించుకొనేటంత ఘోరమైనది. అది యిచ్చు జీతము మరణమే (రోమా 6:23).

మనుష్యుడే పంట విత్తునో దానినే కోయునను సార్వజనిక సూత్రమును అందరు తెలిసికోవాలి. "మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడేమి

విత్తునో అదే పంటను కోయును" (గలతీ 6:7-8). కయీను పాపాన్ని విత్తాడు, దుఃఖాన్ని కోసాడు (ఆది 4:13).

## ముగింపు

మన పనులను ప్రార్థనపూర్వకముగాను, మనస్సాక్షితోను చేయవలెనని పై సంగతులు మనకు బోధించుచున్నవి.

మనం చేసేది యావత్తు యితరులకు సహాయకరంగా గాని, హానికరంగా గానియుండును (1 కొరి 5:6).

మరణం వలన మన స్వరం ఆగిపోయినను, మన క్రియలు మాత్రం ప్రకటించుచునే యుండును. "ఇప్పటి నుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు ... నిజమే, వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంటపోవును" (ప్రక 14:13).

మనక్రియల యొక్క ధ్వని మనలను దీవించడానికో లేక శపించడానికో తీర్పుదినము వరకు వినబడుచునే యుండును "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును పొందునట్లు మనలో ప్రతివాడును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరి 5:10; ప్రక 20:12).

-- లీరోయ్‌బ్రౌన్లో.

## గమనిక !

సత్యవాక్కు ప్రతినెలా పొందగోరువారు కనీసము 30/- రూపాయలను కానుకగా దిగువ చిరునామాకు పంపవలెను :

Satya Vakku, P. O. Box. 80, Kakinada - 533 001

# నీవు సిద్ధముగా యున్నావా ?

*( Are you Ready ? )*

అపొస్తలుడైన పౌలు “నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమేగాక చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని చెప్పెను” (అపొ.కా. 21:13) పౌలు సిద్ధముగా యుండెను. ఆదిమ భాషలో సిద్ధముగా యుండుట అంటే ఆసక్తి కలిగి యుండుటయని అర్థము. క్రీస్తు కొరకు తానేమైతే చేయగలడో దాన్ని చేయుటకు పౌలు సిద్ధముగా యుండెను. మనమును అట్లు చెప్పగలమా? మనము సిద్ధముగా యున్నామా? అపొస్తలుడైన పౌలు నుండి కొన్ని గొప్పపాఠములు నేర్చుకొందాము.

## సువార్త ప్రకటించుట కొరకు

మొదటిగా, పౌలు సువార్త బోధించుటకు సిద్ధముగా యుండెను. రోమా 1:15-16లో అతడిట్లు చెప్పెను: “కాగా నా వలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్తునికి కూడ రక్షణ కలుగ జేయుటకు అది దేవుని శక్తియై యున్నది”. మనలో వున్న నిరీక్షణను గూర్చి హేతువు అడుగు ప్రతివానికి జవాబిచ్చుటకు మనం సిద్ధపడి యుండాలని పేతురు హెచ్చరించాడు (1 పేతురు 3:15).

ఆదిమక్రైస్తవులు సువార్తను బోధించడానికి సిద్ధపడియుండిరి. వారు ప్రతిదినము వాక్యమును ప్రకటించిరి (అపొ.కా. 5:42). దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను (అపొ.కా. 6:7). హింసవలన చెదరిపోయిన వారు సయితము సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4). క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞను వారు యదార్థముగా

అంగీకరించిరి గనుక సిద్ధపడియుండిరి. యేసువారిని యిట్లు ఆజ్ఞాపించెను: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్షవిధింపబడును" (మార్కు 16:15-16). అందువలన వారి తరములోనే లోకమునకంతటికీ సువార్త ప్రకటింపబడెను (కొలస్స 1:23).

సువార్త బోధించుటను మనం తక్కువగా అంచనా వేయరాదు. సువార్త ప్రకటనయను వెర్రితనము చేత నమ్మువారిని రక్షించుటకు దేవుని దయాపూర్వక సంకల్పమాయెనని పౌలు చెప్పెను (1 కొరి 1:21). "వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు ? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించు వారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు?" అని పౌలు ప్రశ్నించెను (రోమా 10:14-15).

సువార్త ప్రకటించుటకు మనం సిద్ధముగా యున్నామా? ప్రశ్నించు కొందము.

క్రీ॥శ 1260లో చైనాలో కుబ్లైఖాన్ అనునతడు ఏలనారంభించెను. 30 సం॥ల మట్టుకు, తాను మరణించే వరకు మంగోలు జాతీయులకు ఏలికగా అతడుండెను. అతని కాలంలో వెనీసునగరం నుండి నీకొలో, మఫియోపోలో అను సోదరులు చైనా రాజధాని పేకింగ్ పట్టణమునకు వెళ్లిరి. వారిని కుబ్లైఖాన్ సాదరముగా ఆహ్వానించెను. ఈ సోదరులిద్దరు 1266లో తమ స్వదేశమునకు తిరిగి వెళ్లినప్పుడు పోప్‌కు కుబ్లై ఖాన్ వారి ద్వారా ఒక వర్తమానము పంపించెను. క్రీస్తునందు విశ్వాసము గల వందమందిని తన దేశమునకు పంపించుమని అతడు వర్తమానమును పంపెను. "వారు వచ్చి క్రైస్తవ్యము శ్రేష్టమైన మార్గమని, మిగతా వాటన్నిటి కంటె సత్యముపై, వాస్తవములపై ఆధారపడి యున్నదని తన దేశస్థులకు బోధించాలని అతడు కాంక్షించాడు".

పోపు ద్వారా పంపబడిన వారు ప్రాథమిక సువార్త సత్యములనే బోధించుటకుపకరిస్తే ఎంత మేలు జరిగియుండేదో మనం ఊహించుకొన

వచ్చును. వందమంది ! కుబ్లై ఖాన్ యొక్క ఆహ్వానం మేరకు వెళ్లినవారు! నాటి మంగోలు రాజ్యం అంతటికీ వారు సువార్తనందించే తరుణం!!

అయితే కారణాలేమిటో తెలియవుగాని కుబ్లై ఖాన్ యొక్క వినతిని 25 సం॥ల మట్టుకు ఎవరు పట్టించుకోలేదు. 1289లో నికోలస్ IV అను పోపు ఇద్దరినే పంపుటకు నిశ్చయించెను. ఆ యిద్దరిలో ఒకడు పేకింగ్ పట్టణం వెళ్తూ దారిలో మరణించెను.

కుబ్లై ఖాన్ మరణించిన తరువాత 100 మందిని గూర్చిన ఆహ్వానం మరెన్నడు రాలేదు! ఆ సంఖ్య మనకు చాలచిన్నదిగానే కనబడును. ఇప్పుడైతే మనం లక్షలాదిమంది యున్నాము. అయితే అదే ఆహ్వానం నేడు మరల వస్తే ఎంతమంది వెళ్లుటకు సిద్ధముగా యున్నారు?

1949లో దక్షిణ నైజీరియాలో C.A.O. ఎస్సీన్ సత్యమును గ్రహించి దానికి విధేయత చూపాడు. అమెరికాలో టెన్నిస్ రాష్ట్రములో యున్న ఒక క్రీస్తు సంఘము యొక్క బైబిలు కరస్పాండెన్సు కోర్సు ద్వారా అతడు బైబిలును అధ్యయనం చేసాడు. ఎస్సీన్ గారు క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది దేవుని యొక్క గొప్ప సేవకుడయ్యాడు. ఆత్మల రక్షణార్థమైన గొప్ప ఆసక్తిని అతడు కలిగియుండెను. "నాకేమి బోధింపబడిందో, దానినే నేను బోధించే వాడినని" అతడు చెప్పేవాడు. అతని ఉత్సాహము వలన 500 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందారు. అమెరికా నుండి మిషనెరీలు ఎవరు అక్కడికి వెళ్లకముందే వారు బాప్తిస్మము పొందారు. కొంతకాలానికి అమెరికా సోదరులు అక్కడికి వెళ్తే, నైజీరియా సోదరులు, "మీరు మాకు బోధించండి, మేము యితరులకు బోధించుదుము. ఆఫ్రికా అంతటిని క్రీస్తుకొరకు సంపాదించెదము" అని చెప్పారు. ఆత్మల కొరకై ఇంత ఆసక్తి వారు కలిగి యున్నందున గొప్ప అభివృద్ధి అక్కడ సంభవించెను. నైజీరియా లోని సోదరుల ఉత్సాహము వలన ఆఫ్రికాలో మరో పది దేశాలకు సత్యసువార్త వెళ్లింది. వారు దినదినం సువార్త బోధించే అలవాటు కలిగి యుండిరి. వారు సిద్ధపడి యుండిరి.

# శ్రమలనుభవించడానికి

రెండవదిగా, పౌలు శ్రమలనుభవించుటకు సిద్ధపడియుండెను. అపొ.కా. 21:13లో పౌలు బంధింపబడి యెరూషలేములో వెళ్లుటమట్టు కైనను సిద్ధపడియుండెను. పౌలు కనీసము మూడుమార్లు బంధింపబడినట్లు లేఖనములలో మనము తెలిసికొనగలము. గాని అతడు ఏడుమారులు బంధింపబడెనని కొందరంటారు. పౌలు శ్రమ లనుభవించుటకు సిద్ధపడి యుండుటయేకాదు, అతడు శ్రమలను భవించాడు! 2 కొరింథీ 11:23-27లో అతడిట్లు వ్రాసాడు: "వారు క్రీస్తు పరిచారకులా? వెర్రివానివలె మాట్లాడు చున్నాను, నేనును మరి ఎక్కువగా క్రీస్తుపరిచారకుడను, మరి విశేషముగా ప్రయాసపడితిని, మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని. యూదులచేత అయిదుమారులు ఒకటి తక్కువ నలువది దెబ్బలు తింటిని; ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని; ఒకసారి రాళ్లతో కొట్టబడితిని; ముమ్మారు ఓడపగిలి శ్రమపడితిని, ఒక రాత్రింబగళ్లు సముద్రములో గడిపితిని, అనేక పర్యాయములు ప్రయాణముల లోను, నదుల వలననైన ఆపదలలోను, దొంగల వలననైన ఆపదలలోను, నా స్వజనుల వలననైన ఆపదల లోను, అన్యజనుల వలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలన ఆపదలలోను ఉంటిని. ప్రయాస తోను, కష్టముల తోను, తరుచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, తరుచుగా ఉపవాసముల తోను, చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని".

శ్రమపొందడానికి క్రైస్తవులు సిద్ధపడి యుండాలి. "లోకులు నన్ను హింసించిన యెడల, మిమ్మును కూడ హింసింతురు" అని యేసు ప్రభువు చెప్పెను (యోహాను 15:20). "క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు" అని పౌలు చెప్పెను (2 తిమో 3:12). 2 తిమోతి 2:12 మరియు రోమా 8:17ను కూడ చదువుము.

# మరణము కొరకు

మూడవదిగా, పౌలు మరణించుటకు సిద్ధపడి యుండెను. యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమే గాక, యేసునామము నిమిత్తము చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని అతడు అపొ.కా. 21:13లో చెప్పెను. తాను చనిపోవుటకు ముందు, "నేనిప్పుడే పానార్పణముగ పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమై యున్నది. మంచిపోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతికిరీట ముంచబడి యున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అను గ్రహించును" అని వ్రాసెను (2 తిమో 4:6-8).

శతాబ్దముల తరబడి దేవుని ప్రజలు శ్రమనొందుటకును, చావు నొందుటకును సిద్ధపడి యుండిరి. హెబ్రీ 11:32-38లో ఇట్లు వ్రాయబడి యున్నది: "ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలను గూర్చియు వివరించుటకు సమయము చాలదు. వారు విశ్వాసము ద్వారా రాజ్యములను జయించిరి; నీతికార్యములను జరిగించిరి; వాగ్దానములను పొందిరి; సింహముల నోళ్లను మూసిరి; అగ్ని బలమును చల్లార్చిరి; ఖడ్గ ధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపర్చబడిరి. యుద్ధములో పరాక్రమశాలులైరి; అన్యుల సేనలను పారదోలిరి. స్త్రీలు మృతులైన తమవారిని పునరుత్థానము వలన మరల పొందిరి. కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి. మరికొందరు తిరస్కారములను కొరడాదెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి. రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొర్రెల చర్మములను మేక చర్మములను వేసికొని, దరిద్రులై యుండి శ్రమపడి హింస పొందుచు,

అడవులలోను కొండలమీదను, గుహలలోను సొరంగముల లోను తిరుగులాడుచు సంచరించిరి. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు". స్తెఫను క్రీస్తుకొరకు చనిపోవుటకు సిద్ధపడియుండెను. సువార్తను ప్రకటించినందున రాళ్లతో కొట్టబడి అతడు చంపబడెను (అపొ.కా. 7:59-61). యాకోబు క్రీస్తుకొరకు చనిపోవుటకు సిద్ధపడియుండెను. అతడు ఖడ్గముచే వధించబడెను (అపొ.కా. 12:1-2). అంతిప క్రీస్తు కొరకు చంపబడెను (ప్రక 2:13). ఈ పరిశుద్ధులు గొప్ప సత్యము నెరుగుదురు గనుక వారు మరణించుటకు సిద్ధపడి యుండిరి. తమ ప్రాణములను పోగొట్టుకొనువారు, వాటిని రక్షించుకొందురు (మత్త 10:39; ప్రక 2:10).

దేవుని పరిశుద్ధులు దేవుని వాక్యమును బోధించుటకు సిద్ధపడి యుండిరి. శ్రమల నొందుటకు వారు సిద్ధపడియుండిరి. దేవుని నెదుర్కొనుటకు వారు సిద్ధపబడి యుండిరి. "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" యని ఆమోసు 4:12 చెప్పుచున్నది. తీర్పుదినమున మన దేవుని కలిసికొనుటకు మనం సిద్ధపడి యుండాలి. నీవు సిద్ధముగా యున్నావా?

-- జాన్ స్టేసీ.

# ఆది - అంతము

## (ఆదికాండము - ప్రకటన గ్రంథము)

బైబిలు అంతా ఒకేఒక్క కధనం. బైబిలులో ఆదికాండములో ఆరంభమైన కధనం ప్రకటన గ్రంథం ఆఖరి భాగంలో అంతమగును. దిగువ సంగతులను గమనించుదాం.

బైబిలులో మొదటి మాటలు : "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా. 1:1)

బైబిలులో ఇంచుమించు చివరి మాటలు : "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని" (ప్రక 21:1).

"జలరాశికి ఆయన సముద్రములని పేరుపెట్టెను" (ఆది.కా. 1:10)

"సముద్రమును ఇకలేదు" (ప్రక 21:1).

"చీకటికి రాత్రియని ఆయన పేరుపెట్టెను" (ఆది 1:5)

"అక్కడ రాత్రియుండదు" (ప్రక 21:25).

"దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను" (ఆది 1:16).

"ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు" (ప్రక 21:23).

"నీవు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవనెను" (ఆది 2:17)

"మరణము ఇక ఉండదు" (ప్రక 21:4).

"నీ ప్రయాసమును గర్భవేదనను మిక్కిలి హెచ్చించెదను" (ఆది 3:16)

"దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు" (ప్రక 21:4).

"నీ నిమిత్తము నేల శపింపబడియున్నది" (ఆది 3:17)

"ఇకమీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు" (ప్రక 22:3).

మానవులను మోసగించు శక్తివలె సాతాను కనబడును (ఆది 3:1,4)

సాతాను అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడి కనబకుండ నాశనము చేయబడును (ప్రక 20:10).

"ఆదాము హవ్వలు జీవ వృక్షము నుండి బయటకు పంపివేయబడిరి" (ఆది 3:22-24)

జీవ వృక్షము ఫలించుచు కాపులుకాయుచు మరల కనబడును (ప్రక 22:2).

"ఆదాము హవ్వలు దేవుని సన్నిధి నుండి తోలివేయబడిరి (ఆది 3:24)

"ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు" (ప్రక 22:4).

"మానవుని మొదటి గృహము (నివాసము) ఒకనది యొడ్డున ఉండెను (ఆది 2:10)

"మానవుని నిత్యనివాసము కూడ జీవ జలనది యొడ్డున యున్నట్లు చెప్పబడెను (ప్రక 22:1).

మానవుని చరిత్రను ఆరంభించినవాడు, ముగించువాడు దేవుడే. ఆయనే ఆదియు అంతమునై యున్నాడు. మనం నిమిత్త మాత్రులమే.

సంక్షిప్త ప్రసంగము:

# విశ్వాసము ద్వారా రక్షణ

*( Salvation by Faith )*

1. విశ్వాసమనగా నేమి ?

"విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" (హెబ్రీ 11:1).

2. రక్షణ పొందుటకు విశ్వాసము అవుసరమా ?

-- **బైబిలు ఇట్లు చెప్పుచున్నది:** (రోమా 5:1; 14:23)

"కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని, నేను ఆయనననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపము లోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను" (యోహాను 8:24)

"ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడ లేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము" (హెబ్రీ 11:3)

3. విశ్వాసము ఎట్లు కలుగును ?

-- **వాక్యమును వినుట ద్వారా.** (రోమా 10:14-17)

-- **వాక్యమును చదువుట ద్వారా**

"అనేకమైన యితర సూచకక్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30-31)

4. విశ్వాసము ఒక్కటి మాత్రమే రక్షించునా ?

-- **బైబిలు ఇట్లు చెప్పుచున్నది.** (యాకోబు 2:14-19, 24-26)

"ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగల వాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను" (1 కొరి 13:2)

5. విశ్వాసము ఎట్లు రక్షించును ?

-- **విశ్వాసము దేవుని పిల్లలగుటకు అధికారమనుగ్రహించును.**

"ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:11,12).

-- **మారుమనస్సు ద్వారా** (2 పేతురు 3:9; మత్త 21:28-31).

-- **ఒప్పుకొనుట ద్వారా** (మత్త 10:32,33; అపొ.కా. 8:37).

-- **బాప్తిస్మము పొందుట ద్వారా** (మార్కు 16:16; అపొ.కా. 22:16).

-- **ఆరాధన చేయుట ద్వారా** (యోహాను 4:23-24).

-- **మేలు చేయుట ద్వారా**

"తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే" (యాకోబు 1:27).

-- **క్రైస్తవ జీవితం ద్వారా**

"ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు. మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండ మీదనుండు పట్టణము మరుగైయుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోక మందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్త 5:13-16).

**ముగింపు :**

రక్షించు విశ్వాసము విధేయత చూపునట్టిది.

పవిత్ర విశ్వాసము పరలోకమునకు నడిపించును.

-- జె.పి. విలియమ్స్.

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘ

# సువార్త ప్రసారములు

**తెలుగు :** ప్రతి ఆది,సోమ,మంగళ, గురువారములు
మధ్యాహ్నం 2:00 నుండి 2:15 వరకు

ప్రసంగీకులు:- జాషువాగూటం -- కాకినాడ.

**హిందీ :** ప్రతి ఆదివారం రాత్రి 8:45 నుండి 9:00 వరకు
ప్రతి గురువారం రాత్రి 9:00 నుండి 9:15 వరకు

ప్రసంగీకులు:- సన్నీడేవిడ్ -- న్యూఢిల్లీ.

**తమిళం :** ప్రతి ఆదివారం సా॥ 6:45 నుండి 7:00 వరకు
ప్రతి గురువారం సా॥ 5:45 నుండి 6:00 వరకు
ప్రతి శుక్రవారం సా॥ 5:30 నుండి 5:45 వరకు

ప్రసంగీకులు:- పి.ఆర్. స్వామి -- బెంగుళూర్.

**మలయాళం :** ప్రతిశుక్రవారం సా॥ 3:45 నుండి 4:00 వరకు

ప్రసంగీకులు:- పి.ఆర్. వర్గీజ్ -- త్రివేండ్రం.

ఈ కార్యక్రమములు అందరు వినండి. అందరికీ విన్పించండి. సువార్త వ్యాప్తి కొరకు మాతో సహకరించండి.

**Our E-mail address:**
satyavanicoc@yahoo.com

## సంక్షిప్త వార్తలు

2002 జూలై 31వ తేదీ బుధవారం రాత్రి తూ॥గో॥జిల్లా మురమళ్ల మండలం గోగుల్లంకలో సువార్త కూటము జరిగెను. దానిలో సోదరులు జి.షద్రక్ గారు వాక్యోపదేశము గావించిరి. ఇద్దరు పురుషులు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. గోగుల్లంకలోను, గుత్తినదీవిలోను సోదరులు యు. స్టాలిన్ గారు సువార్త చాటుచున్నారు.

ఆగష్టు 25వ తేదీ ఆదివారం ఉదయం నుండి సత్యవాణి కార్యక్రమాలు టి.వి.లో కూడ ప్రసారం చేయబడుచున్నవి. ఆ కార్యక్రమాలను **S.S.** Music ఛానల్‌లో ప్రతి ఆదివారం ఉదయం 7.00 గం॥ల నుండి చూడగలరు. మొట్టమొదటి టి.వి. కార్యక్రమానికే చాలమంది తమ సంతోషాన్ని ఫోన్లద్వారాను, ఈ-మెయిల్ ద్వారాను, ఉత్తరాల ద్వారాను తెలియజేసారు. వారందరికీ ఈ ప్రతిక ద్వారా ధన్యవాదాలు తెలియజేయుచున్నాము. సత్యవాణి రేడియో మరియు టి.వి. కార్యక్రమాలను మీరు, మీ బంధుమిత్రులు వినండి, విన్పించండి.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02/2002

From:
**SATYA VAKKU**
**P.O. BOX 80,**
**KAKINADA - 533 001**

To

Edited & Published by Joshua Gootam & Published at SATYA VANI, Church of Christ & Printed by him at Satya Vani Publications, Sambhamurthy St. Kakinada -533 004.